# సలహా

కొత్తకోడలు బెరుకుగా, బెదురుగా ముందుగది కిచెన్‌లోనే కూర్చుంది స్నానం పానం అయినా లేకుండా అసలా మనిషే అక్కడ లేనట్లుగా ప్రవర్తించ సాగారు పోగులు, పోగులు భార్య

పోగులు కొడుకు తనకి నచ్చిన పిల్లని. కానీ కట్నం లేకుండా రిజిష్టర్ మేరేజ్ చేసుకుని, పెళ్ళాన్ని ఇంటికి తీసుకు రావడంతో ఇంట్లో పెద్ద గాలి దుమారం లేచి, క్రమంగా తగ్గింది

పోగులు స్నేహితుడు జోగులు సాయంత్రం పోగులు ఇంటికి వచ్చాడు పరిస్థితి గ్రహించాడు

"ఒరే పోగులూ, నా మాట విను శాఖ వేరైనా మన కులమేగా, పైసా కట్నంలేదని వాళ్ళమీదకి విరుచుకు పడితే ఇక నీ గడప తొక్కరు ఉన్న ఆ ఒక్క కొడుకునీ దూరం చేసుకుంటే ఎలా? " తగు రీతిలో హితబోధ చేసాడు.

పోగులుకి కోపం తగ్గకపోయినా కొద్దిగా మెత్తబడ్డాడు

"నీకేం ఫర్వాలేదోయ్! అయినా మరీ సివిల్ మేరేజ్ ఏమిటి? కనీసం గుళ్ళోనైనా చేసుకుని వుండాల్సింది జాగ్రత్తగా మెసులుకోండి " చెప్పాల్సిన నాలుగు మాటలు జోగులు పోగులు కొడుక్కి చెప్పి తండ్రీ కొడుకుల మధ్య రాజీ కుదిర్చి వెళ్ళాడు

కాలం నిజంగానే రాజీ కుదిర్చింది అత్తా కోడళ్ళ మధ్య తండ్రీ కొడుకుల మధ్య

నాలుగు సంవత్సరాలతర్వాత ఓరోజు .

"నాకీ కోడలు అవసరంలేదు అసలు నాకు కొడుకే పుట్టలేదనుకుంటాను తక్షణం ఇద్దరూ బయటకి నడవండి "

ఒక రోజు పోగులు ప్రక్క ఇంట్లో వుండే జోగులు ఇంటి పెంకులు ఎగిరి పోయేలా అరవడం, మనవడితో ఆడుకుంటూన్న పోగులుకి, పోగులు భార్యకీ వినబడ్డాయి

ఇద్దరూ ఒకరి మొహాలు మరొకరు చూసుకున్నారు తెల్లబోతూ

"కోపంమీద వున్నట్లున్నాడు నే సర్ది చెబుతాను" అన్నాడు పోగులు హడావిడిగా లేస్తూ

భర్తకి కండువా అందించింది పోగులు భార్య, ప్రక్కవాటాలోని పరిస్థితి గ్రహించి

—మల్లాది వెంకటకృష్ణమూర్తి

